# చంపావతి

ఆంధ్ర శేషగిరిరావు గారు, [సారస్వత సమాజము]

ఆది ఆరావళీ పర్వతారణ్యవాటిక. త్రాచు పాము పిల్లవలె పరుగెత్తుచుండు సెలయేటితీరము. సాంద్రముగా బెరిగియున్న మహావృక్షముల నడుమ నొక పటకుటీరము. అందు రాణాప్రతాపుడును, మహారాణి గుణవతియు ఆసీనులై యుండిరి. వారు కట్టుకొనినవి ముతుకబట్టలు. వారి శరీరములు బక్క-చిక్కి యున్నవి. వదనములు తీవ్రవిచారగ్రస్తములై యున్నవి. కాని వారిరువురి విశాలనయనములయందును రాజపుత్రశౌర్యాగ్ని చింతనిప్పువలె ప్రజ్వరిల్లుచునే యుండెను. ఏదియో గభీరవిషయ మిప్పుడు వారి హృదయములు కలతపెట్టుచున్నట్లు కనుపించుచున్నది. చాల కాలమువఱకు వారు మౌనము తాల్చియుండిరి. తుదకు రాణాప్రతాపుడు దీర్ఘనిశ్వాసము పుచ్చి.—

'గుణవతీ! మనము నేడెంత దురదృష్టవంతులము? ఆకలిగొన్న బ్రాహ్మణుడొకడు తిండిదొరకక మన గుమ్మమునుండి పోవలసివచ్చెగదా! బప్పరావుల వంశమునకు నేనెంత అపకీర్తి తెచ్చుచుంటిని? రాజపుత్రస్థానమున కంతకును తిలకాయమానముగ నుండిన మేవాడు రాజవంశము నేడెట్టి కటికిదరిద్రమనుభవించుచున్నది? ఆకలిగొన్న అతిథికి పట్టెడన్నము పెట్టనేరని నాబ్రతుకేల? ఓ, భగవానుడా! నాయందు దయయుంచి ఈ దైన్యమును బాపుము. ఓ, మృత్యుదేవతా! నీకరాళవదనగహ్వరమును తెరచి నన్ను మ్రింగివేసి బప్పరావులవంశగౌరవమును నిలబెట్టుము.'—

అనుచు రాణాప్రతాపుడు మూర్ఛావివశుడయ్యెను. రాణి గుణవతి నాథునిశిరము తన యంకతలమున జేర్చి చీర చెఱగుతో నెమ్మదిగ విసరుచుండెను. కొంతసేపటికి రాణా రెప్పలు విప్పిచూచెను.

అంతట మహారాణి ఇట్లు చెప్పెను.— 'ప్రాణేశ్వరా! విచారింపకుడు. ఇంతవఱకు నొకకంటితో జూచుచుండిన భగవాను డిట్టి కష్టకాలములో మనలను మఱవజాలడు. భగవానుడు దయార్ద్రహృదయుడు. కావున, ప్రాణప్రియా! ధైర్య మవలంబింపుడు. శౌర్యజీవులగు బప్పరావుల వంశమున జననమొందిన రాణాప్రతాపసింహు డిట్టి అధైర్యమొందుట కానిపని.' అందులకు రాణా ఇట్లు బదులుచెప్పెను:

'గుణవతీ! నాజన్మములో మొదటిసారి నేడు క్షుధార్తుడగు విప్రునకు పట్టెడన్నము పెట్టలేకపోయితిని. ఆవిప్రుడు తిరిగివచ్చెదనని

చెప్పియున్నాడుగదా! అప్పు డాతనికి నేనేమని చెప్పుదును? మనము, చాల దినములనుండి కడుపునిండ తిండితిని యెఱుగము. మన పుత్రుడు అక్షయ కుమారుడును, మన పుత్త్రిక స్వర్ణ

ఇప్పు డిక్కడకు వచ్చియుండకపోదును, గాని—

గుణ.—కాని, ఏమి?

చంపా.—ఆబ్రాహ్మణు డాఁకలి దీర్చికొనక



"ప్రాణేశ్వరా! విచారింపకుఁడు......"

కుమారియు తిండిలేకనే మనలను విడిచిపోయిరి. అప్పుడుకూడ నాకింత విచారము కలుగలేదు. నాధైర్య కంచుకము సడలలేదు. కాని, నేడు......అయ్యో......'

ఒక్కొక్కప్పుడు వజ్రకఠినహృదయములుకూడ ద్రవీభూతములగును. మఱి మాటలాడుటకు దార్ఢ్యములేక రాణాప్రతాపుడు తిరిగి మూర్ఛావివశు డయ్యెను.

౨

అప్పుడు చిన్నితమ్ముడు సుందరసింగుతో చంపావతి లోనికివచ్చెను.

గుణవతి.—చంపా! ఇప్పు డిక్కడకేల వచ్చితివి?

చంపావతి (ఒక్కనిముసముాగి).—అమ్మా!

మన కుటీరమునుండి పోనక్కఱలేదు.

గుణ.—ఏమి నీకు అతిథిసంగతి తెలియునా?

చంపా.—(ఫలభారానమితమైన చెట్టువలె తలవంచుకొని) నాన్నగారి మాటలను నేను వింటిని.

గుణ.—(కోపముతో బొమముడివైచి) ఇతరులు చెప్పుకొనుమాటలను పొంచియుండి రహస్యముగ వినుచుంటివా?

చంపా.—అమ్మా! నన్ను క్షమింపుము. ఇట్టి తప్పానరించుటకు నా కిదియే తొలిసారి. కావున నా యీతొలితప్పిదమును మన్నింపుము. అతిథి ఆకలి దీర్చికొనక పోనక్కఱలేదని నాయనగారితో మనవిచేయుము. ఆ అతిథికి నే నాహార మిచ్చెదను.

తోడనే రాణా కన్నులుతెఱచి లేచి కూర్చుండి.



“తల్లీ, అతిథికి ఆహారమిచ్చెదవా?......”

‘తల్లీ! అతిథికి ఆహార మిచ్చెదవా? ఎక్కడనుండి తెచ్చెదవమ్మా?’ అని ఆత్రముతో నడిగెను.

‘ఇప్పుడే వచ్చెద’నని చంపావతి వెడలి పోయెను.

సుందరసింగు ఏడ్చిఏడ్చి నీరసముచే దల్లి యొడిలో నిద్రించెను.

ఒక గడియకు దరువాత చంపావతి రెండు చిన్ని రొట్టెముక్కలతో బ్రవేశించెను. రొట్టెముక్కలను జూచుటతోడనే రాణా ప్రతాపుని ముఖమున సంతోషము పుష్పించెను. సంతుష్టవదనముతో నాతడు.—

‘తల్లీ! నీకీరొట్టెముక్క లెక్కడివి?’ అని అడిగెను.

దానికి చంపావతి,

‘నిన్నటి సాయంకాలము నా కాకలిలేక పోవుటచే వీనిని దాచిపెట్టితిని. నేటి యుదయమున వన్యఫలములు తిని ఆకలిదీర్చికొంటిని. సుందరసింగు ఏడ్చినప్పుడు పెట్టవచ్చును గదా యని వీనిని భద్రపఱచితిని. సుందరసింగు ఇప్పుడు నిద్రపోవుచున్నాడు. కావున ఈరొట్టెలను అతిథి కొసగుదము;’ అని బదులుచెప్పెను.

ఈమాటలు వినుసరికి బ్రతాపుని హృదయమున ప్రేమప్రవాహము పొంగి పొరలి వెల్లువయై ప్రవహించెను. ఆతడు కూతు బిగ్గ కౌగిట బొదవిపట్టి ‘తల్లీ, నిన్ను భగవానుడు రక్షించుగాక’ అని ఆశీర్వదించెను.

3

ఆ రెండు రొట్టెముక్కలతో బ్రాహ్మణుని ఆకలి తీరునా అనుసందేహము రాణాకు దోచెను. క్రొత్తరొట్టెల నాతడెట్లు సంపాదింపగలుగును? తమ్మునియందున్న మమకారము కొలదిని తన ఆకలి చంపుకొని చంపావతి దాచియుంచినది కావున ఆ రెండు రొట్టెముక్కలైనను ఆపటకుటీరమున దొరికినవి. అధికముగా గావలయు నన్నచో లభ్యమగునా? ఈసంగతి రాణాప్రతాపుడు గుణవతి చెవులలో నూదెను. ఆ గుసగుసల యర్థము చంపావతి గ్రహించి,

‘తండ్రీ! నాదగ్గర ఈరాగిడబ్బులున్నవి. వీనిని తీసికొనిపోయి పిండి కొనితెండు. దానితో క్రొత్త రొట్టెలుకాల్చి అతిథికి బెట్టవచ్చును,’ అనియెను.

ఆత్రముతో నారాగి డబ్బులను దీసికొని ప్రతాపుడు దగ్గఱనున్న కొండపల్లెకు బో

యెను. చాలకాలమునుండి ఏడుముళ్ళవైచి ప్రాణపదముగ దాచుచున్న చంపావతి రాగి డబ్బులు నాటితో పిండిగా మారిపోయినవి.

ప్రతాపుడు పిండి కొనితెచ్చిన కొంత సేపటికి అతిథిబ్రాహ్మణుడు తిరిగివచ్చెను. అంతకుపూర్వము చంపావతి ఆ పటకుటీరాభ్యంతరభాగమున కసపూడ్చి కలయంపిచల్లి గడ్డిచాపపఱచి అతిథిపూజకై సర్వమాయత్తముచేసి యుంచెను. ఆ అతిథికి నేబదియేండ్లుండును. చీకిపాతలు కట్టుకొనియున్నను అతని ఆకారముగంభీరముగ నుండెను. ఆకలిగొన్న ఆ బ్రాహ్మణుడు, 'తల్లీ!' అనుచు పటకుటీరమునుసమీపించెను. చంపావతి బయటకు వచ్చి చాపపైగూర్చుండుమని కోరెను. ఆసీనుడై అతడు,

'తల్లీ! ప్రతాపసింహ మహారాజు నీకేమి కావలయును?' అని అడిగెను.

చంపావతి.—ఆర్యా! ఆయన మా నాయనగారు. అతిథిపూజకు నన్నాయన నియమించెను.

అని చెప్పుచు నాహారము గొనితెచ్చుటకై లోనికరిగెను. అప్పుడా అతిథి మొగమున రుద్ధమైన సంతోషచిహ్నము తొంగి చూచుచుండెను. భూర్జపత్రమున పది చిన్నిరొట్టెముక్కలుంచి ఆమె అతిథిముందర నుంచి దొప్పతో మంచినీళ్లు తెచ్చియిచ్చెను. అతిథి ఆహారమును గైకొనదొడగెను.

చంపావతి.—(వినమితవదనయై) మహానుభావా! మా కటికిదరిద్రమువలన మీకిట్టి కొయ్యరొట్టెముక్కలు పెట్టవలసి వచ్చినది. మీ జిహ్వకివి రుచింపవు.



"మహానుభావా! మా కటికదరిద్రమువలన...రుచింపవు"

అతిథి.—రుచింపకేమి? తల్లీ! ఆకలి గొన్నవానికి రుచులతో నిమిత్తము లేదు.

రెండుమూడు నిమిషముల తరువాత అతిథిఆహారమును ముగించిలేచి రాత్రివచ్చి రాణావారి దర్శనము చేతుననిచెప్పి వెడలిపోయెను. అతిథి నిష్క్రమణము తల్లిదండ్రులకు నివేదించుటకామె సంతోషవికాసవదనయై లోనికరుగుచుండెను. రెండురోజులనుండి ఆహారము ముట్టియెఱుగనిది అగుటచే నామెకు నీరస మెక్కువై పోవుచుండెను. అంతలో నామె లోపలి కడపయొద్ద స్పృహతప్పి పడిపోయెను.

౪

కనుచీకటివేళ. మర్మరధ్వనితో మందవాయువులు అరణ్యసంచార మొనర్చుచుండె

ను. చిక్కి శల్యమైయున్న చంపావతిచావపై బడుండిపోయుండెను. సుందరసింగు మేలుకొని యుండెను.

రాణాప్రతాపుడు— (నిస్పృహా తెల్పు నిట్టూర్పువిడిచి) 'ఓ! భగవానుడా! వంశగౌర వము నిలబెట్టగల యిట్టి సంతానమును నాకు లేకుండ దీసికొనిపోవుచుంటివా?' అనియెను.

సుందరసింగు— అమ్మా! అక్క అలా గున పండుకొనియున్న దేమి?

గుణవతి—(కన్నీరు తుడిచికొని) నాయ నా! నిద్రపోవుచున్నది.

అంతటను నిశ్శబ్దము విరాజమానమై యుండెను.

తుదకు రాణా గుణవతితో నిట్లనియెను;

'అక్బరుపాదుషాకు ప్రత్యుత్తరమేమంపు వను. ఆతని అధికారమున కొప్పుకోలిచ్చినచో నన్ను స్నేహితునికంటె ఎక్కు వగా జూచెదనని యూత్త రముత్తరమున వ్రాయుచు న్నాడు. నా నిస్సహాయ స్థితిజూచి ఆతనికి జాలి కలుగుచున్నదనియు, తిన తిండి లేక అల్లాడుచున్న నా బిడ్డలను చూచిదైన తనతో సంధి కావించుకొని పేరునకు మాత్రము తన అధికారముఅంగీకరింపవల సినదనియు ఆతడు చెప్పుచు న్నాడు. ఈమాటలురుచిం పనిచో నేను నాయిష్టమువచ్చినచోటికి స్వేచ్ఛ గా బోవచ్చుననియు, అతనుగాని అతని సరి దారులుగాని ఇకముందు నాకేవిధమైన ఇబ్బం దియు దెచ్చిపెట్టరనియు తుదిమాటగా అక్బరు వ్రాయుచున్నాడు.'

అప్పుడు పటకుటీరాభ్యంతర భాగమున పలుకు సవ్వడి వినవచ్చెను. ప్రతాపుడు నివ్వె అపాటుతో— 'ఎవరువారు' అని ప్రశ్నించెను.

ప్రత్యుత్తరము రాలేదు.

'ఎండుటాకుల మర్మరధ్వని కాబోలును' అని గుణవతి అనియెను.

'అక్బరు పాదుషా నిజముగా దయార్ద్ర హృదయుండు' అని ప్రతాపు డనియెను.

౫

సీసము కరిగించి చెవులలో బోసినట్లైనది కాబోలు చంపావతికి, ఆమాటలు వినుటతో



"ఆహా! నేను అక్బరుపాదుషా దయార్ద్రహృదయమును కనుగొంటిని......"

దనే మునుచుకొని వచ్చుచున్న నీరసమును పాటించక ఆమె ముంజేతు లాధారముగ లేచి:

'ఆహా! నేడు అక్బరుపాదుషా దయార్ద్ర హృదయమును కనుగొంటివి. రేపు అతనిసేవ .........లో నొక.........రసపుత్రుల స్వాతంత్ర్యము నాటితో అస్తమించునని జ్ఞప్తియుంచుకొనుము. రసపుత్రుల స్వాతంత్ర్యలక్ష్మిని చేజేత ఒరునకిచ్చునంతటి పౌరుష హీనుడ... గాకుము. తిండిలేక అల్లాడుచున్న సిబిడ్డలకై అతడు విచారించు చున్నాడా? రాజా వారిసంతానము అతని ఆదరణ గడ్డిపరకగా చూచునని అక్బరు గ్రహించుగాక! హల్దీ ఘాటు యుద్ధము నాతి చింతలో మఱచి పోయెను కాబోలు?'

ఇక నామె మాటాడలేక పోయినది. మేను చాపపై వాల్చినది. ఆశ్చర్య చకితులై ప్రతాపుడు గుణవతియు చూచుచుండిరి.

అంతట ప్రతాపు డిట్లనియెను:

'ఈనాశుద్ర దేహమున కొన యూపిరి యుండునంతదనుక నేను చిత్తూరునకై పోరదను. అట్లని శపథము చేయుచున్నాను. రాజపుత్ర స్వాతంత్ర్యరక్షణమునకే నా జీవితము ముగించుకొనెదను. శౌర్యాగ్నిని రవులు జేయు నిట్టి సత్సంతాన మున్నంతవఱకు అక్బరు పాదుషా నన్ను జయించుట కలలోని వార్త.'

'నిజ మట్టిదే' అని చంపావతి హీనస్వరముతో బలికెను.

'నిజమట్టిదే' అని బయట నొక గంభీర స్వరము వినవచ్చెను. వెంటనే అక్బరుపాదుషా లోనికి జొఱబడెను.

చంపావతి—'మనవిభో' అనియెను.

'ఓ, ప్రతాపసింహ మహారాజా! నీశౌర్యము నన్ను పూర్తిగా లోగొన్నది. నీవంటి వీరదేవతల పుట్టకచే పవిత్రమైన నీ భారతవర్షమంతయు సత్కీర్తికాంతకు విలాసమందిరము. చంపావతి దేశభక్తి, ఆత్మగౌరవము నిరుపమానము. నీపై కత్తిగట్టి ఇక నేనపజయముల నెదుర్కొనజాలను.' అనిఅక్బరనియెను.

బాష్పపూర్ణములగు నేత్రములతో వారొండొరులను జూచుకొనిరి. అప్పుడు చంపావతి ఒకసారి కదలెను. అంతతో నామె అవయవచలనము, హృదయస్పందనము కట్టువడి పోయెను.

సంపూర్ణము